క్లుప్తంగా

సర్వీసు రోడ్డులో నిలిచిన వర్షపు నీరు



జక్రాన్‌పల్లి: మండలంలోని చాంద్‌మియాబాగ్ తండా వద్ద 44వ నెంబర్ జాతీయ రహదారి పక్కన గల సర్వీసు రోడ్డులో వర్షపు నీరు నిల్వ ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పడకల్, కలిగోట్, చింతలూర్ గ్రామాల ప్రజలు ఈ సర్వీసు రోడ్డు నుంచి నిత్యం నిజామాబాద్ పట్టణ ప్రాంతానికి ఈ రోడ్డు వెంటే ప్రయాణిస్తుంటారు. వర్షపు నీరు సర్వీసు రోడ్డులో నిల్వ ఉండడం పట్ల వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

వర్షంతో అన్నదాతకు అవస్థలు



సిరికొండ: గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలు అన్నదాతకు కన్నీళ్లు పెట్టిస్తున్నాయి. కోతకు వచ్చిన మొక్కజొన్నలు, సోయాబీన్‌లను కాపాడుకోలేక ఆవేదన చెందుతున్నారు. కోత చేసిన మక్కలు ఆరబెడితే వర్షానికి తడిచి ముద్దవుతున్నాయని వాపోతున్నారు. ఆరబెట్టిన మక్కలను వర్షం నుంచి కాపాడుకోవడానికి తాటిపత్రుల్లో కప్పి ఉంచుతుండటంతో అవి ముక్కిపోతున్నాయని రైతులు తెలిపారు.

బర్ధిపూర్ చర్చిలో వృద్ధులకు సన్మానం



డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్ సీఎస్ఐ వెస్లీ చర్చిలో ఆదివారం వృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులను శాలువాలతో సత్కరించారు. వృద్ధాప్యం అనేది శాపం కాదని భగవంతుని ఆశీర్వాదమని చర్చి ఫాదర్ రెవరెండ్ దినకర్ పేర్కొన్నారు. కమిటీ పెద్దలు, సంఘ నాయకులు నీరడి పద్మారావు, పౌలు, సురేందర్, జాన్ బాబు, మహేందర్, వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి మండల కేంద్రానికి చెందిన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు ఆదివారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి సహకారంతో గ్రామానికి చెందిన 12 మంది బాధితులకు కలిపి మంజూరైన రూ. 2. 80 లక్షల చెక్కులను నాయకులు అందజేశారు. జక్రాన్‌పల్లి మాజీ సర్పంచ్‌లు కాటిపల్లి నర్సారెడ్డి, జక్కం బాల్‌కిషన్, జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు గోర్త రాజేందర్, రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సొప్పరి వినోద్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గంగారెడ్డి, నాయకులు వసంత్‌రావు, గన్ను లక్ష్మణ్, జితేందర్‌నాయక్, శ్రీధర్, అక్బర్, సురేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీలో పడిన గోమాతను కాపాడిన ట్రాఫిక్ హోంగార్డ్

ఖలీల్‌వాడి: నగరంలోని వీక్లీమార్కెట్‌లోని డ్రెయినేజీలో గోమాత శనివారం రాత్రి పడిపోయింది. ఈవిషయాన్ని స్థానికులు ట్రాఫిక్ హోంగార్డు దృష్టికి తీసుకెళ్లారు. స్థానికుల సహాయతో ట్రాఫిక్ హోంగార్డు జీవన్‌సింగ్ గోమాతను బయటకు తీశారు. దీంతో ట్రాఫిక్ హోంగార్డును స్థానికులు, ట్రాఫిక్ ఏసీపీ మస్తాన్‌అలీ, సీఐ ప్రసాద్ అభినందించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,20,000	వెండి(కిలో)	1,52,000
22 క్యారెట్స్	1,10,897		- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	40	80	దోసకాయ	25	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	50	90
బిర్నీసుకాయ	40	80	గోబిగడ్డ	20	40
కాకరకాయ	40	80	గోబిపువ్వు	40	80
వంకాయ	30	60	బీట్‌రూట్	40	80
పాలకూర	80	160	కరివేపాకు	40	80
మెంతికూర	80	160	చామగడ్డ	30	60
కొత్తిమీర	50	100	చిక్కుడుకాయ	70	140
పుదీనా	50	100	గోరుచిక్కుడు	50	90
క్యాప్సికం	50	100			

-సుభాష్‌నగర్



నగరంలోని నీలకంఠేశ్వర ఆలయంలో చండీ హోమం నిర్వహిస్తున్న అర్చకులు



వినాయక్‌నగర్‌లోని భూలక్ష్మి దేవి ఆలయంలో..



సుద్దపల్లిలో..

మండపాల వద్ద చండీహోమం



ఘన్‌పూర్‌లో..



అర్గుల్‌లో బోనాల ఊరేగింపులో పాల్గొన్న మహిళలు



సిరికొండలో...



సిరికొండలో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

నిజామాబాద్ రూరల్/మోపాల్/జక్రాన్‌పల్లి/ధర్పల్లి/ సిరికొండ/డిచ్‌పల్లి : నగరంలోని నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం చండీ హోమం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీరాం రవీందర్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. హోమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వినాయక్‌నగర్‌లో భూలక్ష్మి దేవి ఆలయంలో అర్చకులు బ్రహ్మశ్రీ జోషి మధుసూదన శర్మ ఆధ్వర్యంలో చండీ హోమం నిర్వహించారు. డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి, నడిపల్లి తండా, ఘన్‌పూర్, ముల్లంగి తదితర గ్రామాల్లో మండపాల వద్ద చండీ హోమం నిర్వహించారు. జక్రాన్‌పల్లి మండలంలోని అర్గుల్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో, సిరికొండలో దుర్గామాతకు బోనాలు తీశారు. మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ధర్పల్లి దమన్నపేటలోని దుర్గామాత మండపం వద్ద బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు సుమన రవి రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మోపాల్ మండలం ముదక్ పల్లిలో దుర్గామాతకు ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు.



ముదక్‌పల్లిలో పూజలు చేస్తున్న ముప్ప గంగారెడ్డి



ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో..



దమన్నపేటలో పూజలు చేస్తున్న మహిళలు

స్వదేశీ వస్తువులను ఉపయోగిద్దాం



బీజేపీ కార్యాలయంలో మన్ కీబాత్ వీక్షిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్, నాయకులు

సుభాష్ నగర్: స్వదేశీ వస్తువులను వినియోగిస్తూ వాటినే ప్రోత్సహిద్దామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ 126వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నగరంలోని సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కంఠేశ్వర్ మండల బీజేపీ నాయకులతో కలిసి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గారు వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ జాతిని ఉద్దేశించి గొప్ప సందేశంతో పాటు ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారని తెలిపారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్ఎస్ఎస్ చేసిన సేవలను ప్రధాని గుర్తు చేశారన్నారు. డాక్టర్ కేశవ బలిరామ్ హెగ్డేవర్, గురూజీల స్ఫూర్తితో వారి ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా జాతీయ పునః నిర్మాణమే లక్ష్యంగా స్వయంసేవకులు పని చేస్తున్నారన్నారు. దేవి నవరాత్రులు, దీపావళి కానుకగా మోదీ దేశ ప్రజలకు గొప్ప బహుమతిగా జీఎస్టీ తగ్గింపులు చేశారన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి గోపిడి స్రవంతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల లక్ష్మీనారాయణ, జిల్లా సెక్రెటరీ జ్యోతి,మండల అధ్యక్షులు, శక్తి కేంద్ర చార్జిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండలో మన్ కీ బాత్ వీక్షణ

సిరికొండ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు మండల కేంద్రంలో ఆదివారం వీక్షించారు. స్వదేశీ వస్తువుల వినియోగం, క్రీడల ప్రోత్సాహం, విపత్తు సహాయక చర్యలు, భారతీయ సంస్కృతి ప్రాచుర్యం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు నక్క రాజేశ్వర్, మండలాధ్యక్షుడు గుర్రం సంజీవ్‌రెడ్డి, ధర్పల్లి బాబురావు, రంజిత్‌రెడ్డి, రాజేందర్, మధు, ప్రభాకర్, గంగారెడ్డి, గోపి, నాగులపల్లి నవీన్, గోపి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మంచిప్ప ప్రాజెక్టు పనులు పూర్తిచేయాలి



నిజామాబాద్‌సిటీ : మంచిప్ప ప్రాజెక్టు 21 ప్యాకేజ్ పనులు పూర్తిచేసి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని 84 వేల ఎకరాలకు నీళ్ల అందించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్‌చేశారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2018లో రూరల్ నియోజకవర్గం సెగ్మెంట్ కు నీళ్లు ఇచ్చేందుకుగాను మోపాల్ మండలంలోని మంచిప్ప ప్రాజెక్టు నీటిని రూ. 2,623 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన 21 ప్యాకేజ్ పనులు సకాలంలో పూర్తి కాలేదని, 2022లో వ్యయంను రివైజ్ చేస్తూ రూ.3,650 కోట్లకు పెంచిన ప్రభుత్వం వాటికి నిధులు కేటాయించలేదని, పనులు పూర్తి కావడానికి మరో రూ. 2వేల కోట్లు మంజూరుచేయాలన్నారు. సమావేశంలో నాయకులు గాదేపాక నతన్, సుధాకర్, రాములు, సాయిలు, గంగాధర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బల్దియా వార్డు ఆఫీసర్ టూ డీఎస్పీ



నిజామాబాద్‌సిటీ : నిజామాబాద్ కార్పొరేషన్‌లో బల్దియా వార్డు ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న రోజా బాయి గ్రూప్–1 ఉద్యోగానికి ఎంపికై ంది. రోజా బాయి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందింది. శనివారం హైదరాబాద్‌లోని శిల్పకళాతోరణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రూప్–1 డీఎస్పీ పోస్టు నియామక పత్రం అందుకుంది. మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్ రోజాబాయిని అభినందించారు.

ఎల్లమ్మ ఆలయ పనుల ప్రారంభం



అమ్మవారికి పూజలు చేస్తున్న భూపతి రెడ్డి



ఆలయ ప్రారంభంలో పాల్గొన్న యూత్ సభ్యులు

ఇందల్వాయి: తిర్మన్‌పల్లి గ్రామంలో ప్రసిద్ధి చెందిన ఎల్లమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులను రూరల్ ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి ఆదివారం ప్రారంభించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధి పనులను సొంత నిధులచే చేపట్టిన గౌడ సంఘం సభ్యులను ఆయన అభినందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కార్యకర్తలు,నాయకులు కృషి చేయాలని సూచించారు. మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, నర్సాగౌడ్, మురళి గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ దన్ల రాజు, ఇమ్మడి గోపి, సంతోష్ రెడ్డి,చింతల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ తల్లి ఆలయం..

సిరికొండ: మండలంలోని పాకాల గ్రామంలో విశ్వమిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్మించిన మైసమ్మ తల్లి ఆలయాన్ని ఆదివారం ప్రారంభించారు. పాకాల, తూంపల్లి, కొండాపూర్ గ్రామాలకు చెందిన దాతల సహకారంతో ఆలయాన్ని నిర్మించినట్లు యూత్ సభ్యులు తెలిపారు.

బంగారు బతుకమ్మ ఉయ్యాలో..



హ్యూస్టన్ సిటీలో బతుకమ్మలతో నిజామాబాద్ జిల్లాకు చెందిన తెలుగువారు



నాందేవ్‌వాడలో బతుకమ్మ వేడుకలో ఐద్వా మహిళలు

నిజామాబాద్ రూరల్: అమెరికాలోని హ్యూస్టన్ సిటీలో నిజామాబాద్ జిల్లాకు చెందిన తెలుగువారు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పువ్వులతో పేర్చారు. బతుకమ్మ ఆడి పాడారు. జిల్లాకు చెందిన పానుగంటి తేజస్వి, దివ్య, దీప్తి, మంజుల, దివ్యారెడ్డి, నియారెడ్డి, మేఘన, హరిప్రియ, మాధురి మహిళలు ఉన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌సిటీ : నగరంలోని నాందేవ్‌వాడలోని సీపీఎం కార్యాలయంలో ఐద్వా ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించారు. ఆదివారం ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత స్థానికులతో కలిసి బతుకమ్మ ఆడారు. అనిత, దీపిక, లింగితండ కళ, స్వప్న, పద్మ, లావణ్య, లక్ష్మి, తదితరులున్నారు.

నేడు సద్దుల బతుకమ్మ

- అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిన అధికారులు
- మార్కెట్లో పూలకు పెరిగిన డిమాండ్

నిజామాబాద్ రూరల్: నగరం సద్దుల బతుకమ్మ వేడుకలకు సిద్ధమైంది. సోమవారం సద్దుల బతుకమ్మ చివరి రోజు కావడంతో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం నగరంలోని మార్కెట్‌లలో పూలకు డిమాండ్ పెరిగింది. పూల కోసం మార్కెట్లో ప్రజల రద్దీ నెలకొంది.



వీక్లీమార్కెట్‌లో పువ్వులను కొనుగోలు చేస్తున్న ప్రజలు

సంస్కృతిలో బతుకమ్మకు విశేష స్థానం

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ
- నగరంలో ఏర్పాట్ల పరిశీలన

నిజామాబాద్‌సిటీ: తెలంగాణ సంస్కృతిలో బతుకమ్మకు విశేష స్థానం ఉందని, ప్రకృతిని పార్వతీదేవిగా మహిళలు పూజిస్తారని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. నిజామాబాద్ నగరంలో సోమవారం సద్దుల బతుకమ్మ నిర్వహించనున్న నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్‌తో కలిసి బొడ్డెమ్మ చెరువు, బతుకమ్మ ఘాట్, వినాయకుల బావి, పులాంగ్‌వాగు, న్యాల్‌కల్ చెరువు, బోర్గాం(కే)లో ఏర్పాట్లను ఎమ్మెల్యే ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సద్దుల బతుకమ్మ ఉత్సవాల్లో ఇందూరు నగర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని, ఘాట్ వద్ద పరిశుభ్రత, రంగురంగుల విద్యుత్ దీపాలు, తాగునీటి వసతి తదితర మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. వారివెంట ఈఈ సీహెచ్. సుదర్శన్‌రెడ్డి, ఏఈ ఇనాయత్ కరీం, బీజేపీ నాయకులు ఉన్నారు.



రఘునాథ చెరువు వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, కమిషనర్

వ్యక్తి నిర్మాణంతోనే సమాజ పరివర్తన

- ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ డాక్టర్ కాపర్తి గురుచరణం



మాట్లాడుతున్న గురుచరణం

సుభాష్‌నగర్: ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న వ్యక్తి నిర్మాణ ప్రక్రియ ద్వారా మాత్రమే సమాజంలో పరివర్తన సాధ్యమవుతుందని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ డాక్టర్ కాపర్తి గురుచరణం అన్నారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు గా నిత్య శాఖ ఆధారంగా వ్యక్తుల్ని నిర్మాణం చేసే నిరంతర ప్రక్రియను కొనసాగిస్తుందన్నారు. నగరంలోని మారుతి నగర్ ఆర్ఎస్ఎస్ బస్తి ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీలోని కమ్యూనిటీ హాల్ లో ఆదివారం సాయంత్రం నిర్వహించిన విజయదశమి కార్యక్రమంలో ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ... హిందూ జీవన పద్ధతిలో ప్రతి ఆచారంలోనూ లోతైన ఆలోచన ఉంటుందని, హిందు జీవన విధానాన్ని మించిన సైన్స్ మరొకటి లేదని తెలిపారు. ఆర్ఎస్ఎస్ ప్రారంభించి 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సమాజంలోని అన్ని రంగాల్లో ఉన్న ప్రజల్లో దేశభక్తి, సామాజిక బాధ్యతను గుర్తు చేయడం కోసమే వివిధ కార్యక్రమాలను రూపొందించినట్లు ఆయన తెలిపారు. దేశంలోని హిందువులందరూ స్వయం సేవకులుగా మారాల్సిన సమయం ఆసన్నమైందని, ప్రతి స్వయంసేవక్ సమాజ హితం కోసం తన సర్వస్వాన్ని అర్పించి పనిచేయడం కోసం సంసిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి ఇంటికి ఆర్ఎస్ఎస్ వెళ్తుందని ఈ కార్యక్రమాలు దేశమంతటా జరగనున్నాయన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త నల్ల దినేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి తనను ముఖ్య అతిథిగా ఆహ్వానించడం గర్వంగా భావిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బస్తీ ప్రముఖ్ బాశెట్టి సత్యనారాయణ, పాము శ్రవణ్, ఉపనగర కార్యవాహ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్

నిజామాబాద్ రూరల్: హిందువుల ఐక్యతకు పంచ పరివర్తన్ ద్వారా ఆర్ ఎస్ ఎస్ కృషి చేస్తుందని ఆర్ఎస్ఎస్ విభాగ్ ప్రచార ప్రముఖ్ దస్తగిరి పేర్కొన్నారు. ఇందూరు నగర శాఖ ఆధ్వర్యంలో నగరంలోని మహాలక్ష్మీ నగర్ బస్తీ లో విజయదశమి ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సిరికొండలో..

సిరికొండ: మండల కేంద్రంలో లొంక రామలింగేశ్వరస్వామి ఆలయంలో రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్ విజయదశమి ఉత్సవాలను ఆదివారం నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని శ్రేణులు సూచించారు. సేవకులు గణవేష్‌ను ధరించి విన్యాసాలు ప్రదర్శించారు. త్యాగరాజు, శ్రీకాంత్, తిరుపతి, లింబాద్రి, రాజు బాపురావు తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ విద్యార్థుల సమ్మేళనం

సిరికొండ: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో 1988–89లో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. 36 ఏళ్లకు కలుసుకోవడంతో ఒకరిని ఒకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ వేడుక కోసం ఇద్దరు దుబాయ్ నుంచి రావడం విశేషం. ఆనాడు విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు పాదాభివందనం చేసి సన్మానించారు.



సిరికొండ జెడ్పీహెచ్ఎస్1988-89 బ్యాచ్ విద్యార్థులు

సంక్షిప్తం

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

సిరికొండ: మండలంలోని కుర్దుల్‌పేట్ గ్రామంలో చెరువు కట్టపై నూతనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించినట్లు కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్ తెలిపారు. బతుకమ్మ, వినాయక, దుర్గమ్మ నిమజ్జనాలకు చెరువు వద్ద చీకటి ఉండటంతో ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే భూపతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలతో సిరికొండ ట్రాన్స్‌కో ఏఈ చంద్రశేఖర్, స్తంభాలు ఏర్పాటు చేసి తీగలను లాగించి విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించారని తెలిపారు. విద్యుత్ సరఫరాను ఏఈ ఆదివారం ప్రారంభించారు. నాయకులు ప్రసాద్, ప్రభాకర్, గ్రామస్తులు ఉన్నారు.

ధర్పల్లిలో స్కూటీ దగ్ధం

ధర్పల్లి: షాపు వద్ద పార్కింగ్ చేసి ఉన్న స్కూటీ(పెట్రోల్)ని గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసిన ఘటన ధర్పల్లి మండలం కేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి తన మెడికల్ షాప్ పక్కన శనివారం రాత్రి స్కూటీని పార్క్ చేసి ఉంచాడు. గుర్తు తెలియని వ్యక్తులు తగలబెట్టడంతో స్కూటీ కాలి బూడిదైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కల్యాణి తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం



డిచ్‌పల్లి: త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో మెజారిటీ జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను గెలుచుకునేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ రూరల్ ఇన్‌చార్జి బాజిరెడ్డి జగన్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నివాసంలో బాజిరెడ్డి జగన్ ను డిచ్‌పల్లి మండల బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు శక్కరికొండ కృష్ణ, దాసరి లక్ష్మీనర్సయ్య, నీరడి పద్మారావుల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ ను కలిసి పార్టీ నాయకులు సన్మానించారు. బీఆర్ఎస్ నాయకులు తాండ్ర అంజయ్య, లింగం యాదవ్, యూసుఫ్, నయీం, సంజయ్ తదితరులున్నారు.

యువత భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

నిజామాబాద్ నాగారం: యువత భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని అఖిలభారత అవయవ,శరీర దాతల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాల గంగాధర్ , యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పెద్ది సూరిబు పేర్కొన్నారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ నిజామాబాద్ జిల్లా కమిటీ, లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు పోషమైన మహేష్ ,లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ జిల్లా నాయకులు ఉదయ్ సూర్య భగవాన్, ధనుంజయ్‌రెడ్డి, యూఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వేణు,గణేష్, అభిషేక్,సాయి చరణ్ తేజ తదితరులున్నారు.

ఇందల్వాయి: స్వాతంత్ర్య సమరయోధుడు భగత్‌సింగ్ జయంతిని ఇందల్వాయి గ్రామ బీజేపీ నాయకులు,కార్యకర్తలు గ్రామంలో ఆదివారం జరుపుకున్నారు. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. లోకాని గోపి, మెండె అశోక్,బుట్టి ప్రసాద్,గంగిరెడ్డి,రవి,అరుణ్,సందీప్,రాకేష్,ప్రణయ్,సతీష్ తదితరులున్నారు.